క్లుప్తంగా

జిల్లాకు డీసీఎల్‌ను నియమించాలి



సిరిసిల్లటౌన్: కార్మిక, శ్రామిక వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న జిల్లాకు ఏసీఎల్, డీసీఎల్ స్థాయి అధికారిని నియమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శనివారం రాష్ట్ర లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్‌లను క్లియర్ చేయాలన్నారు. జిల్లా ఏర్పడి ఆరేళ్లు దాటినా ఏసీఎల్, డీసీఎల్ స్థాయి అధికారిని నియమించలేదన్నారు. జిల్లాలోని కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం జగిత్యాల, కరీంనగర్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి



ముస్తాబాద్: జిల్లా బీడీ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం విలేకరులతోమాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా బీడీ కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. అలాగే రూ.6వేల పెన్షన్‌ను ఇచ్చి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తంగళ్లపల్లిలో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి వదిలేశారన్నారు. 24న సిరిసిల్లలో జరిగే బీడీ కార్మిక మహాసభను విజయవంతం చేయాలన్నారు. నాయకులు వేణు, అనసూర్య, శాంత, కార్మికులు పాల్గొన్నారు.

నియామకం

సిరిసిల్లటౌన్: సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోడం రమణ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన పార్టీ జిల్లా సభల్లో జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో ఆయనను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.



కోడం రమణ

బోయినపల్లి: ఆలిండియా తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని తడగొండకు చెందిన సామాజిక కార్యకర్త బుర్ర సోము నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయభాస్కర్‌కు సోము కృతజ్ఞతలు తెలిపారు.



బుర్ర సోము

సమస్యను పరిష్కరిస్తాం

సాక్షి స్పందన

వేములవాడరూరల్: వేములవాడ మండలం జయవరం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ తీగలను సరిచేయాలని శనివారం 'కర్రంట్ స్తంభం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా సెస్ అధికారులు వేములవాడ సెస్ అధికారులకు వివరణ కోరారు. రెండ్రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు. దీనిపై కాలనీవాసులు ×సాక్షి₹కిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వినియోగంలోకి వంటగది



ధర్మారంలో వంటగదిని ప్రారంభిస్తున్న అధికారులు

కోనరావుపేట: మండలంలోని ధర్మారం ఉన్నత పాఠశాలలో వంటగదిని అధికారులు శనివారం వినియోగంలోకి తెచ్చారు. 'బిల్లు రాలేదని వంటగదికి తాళం' అనే శీర్షికన ఈనెల 21న ×సాక్షి₹లో కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. గ్రామ కార్యదదర్శి శ్రీకాంత్ కాంట్రాక్టర్‌తో మాట్లాడగా వంటగది తాళం అప్పగించారు. కార్యదర్శి ఎంఈవో మురళినాయక్‌కు అప్పగించగా శనివారం ప్రారంభించి వినియోగంలోకి తీసుకొచ్చారు.

రోడ్డు మరమ్మతు

బోయినపల్లి: బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డులో పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డుపై కయ్యపడి కంకర తేలింది. దీనిపై ఈనెల 22న 'సాక్షి'లో వచ్చిన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు. శనివారం బీటీ (డాంబర్) పోసి మరమ్మతు చేశారు. రోడ్డు మర్మమతుపై స్థానిక నాయకుడు నిమ్మ శ్రీనివాసరెడ్డి తదితరులు ×సాక్షి₹కి కృతజ్ఞతలు తెలిపారు.

యారన్ డిపో ఏర్పాటుపై హర్షం

• పట్టణంలో స్వీట్లు పంపిణీ



సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఆసాములు

సిరిసిల్లటౌన్: సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 20న వేములవాడలో జరిగిన బహిరంగ సభలో యారన్ బ్యాంకు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం గణేశ్‌నగర్ చౌరస్తాలో ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆ సాముల సంఘం కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేశారు. యారన్ బ్యాంకు ఏర్పాటుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, జీఎం అశోక్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్, చేర్యాల అశోక్, మండల రాజు, సాగర్, గాజుల శంకర్, దూస అశోక్, ఆమంచి సదానందం, అడ్డగట్ల భాస్కర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సిరిసిల్ల క్రైమ్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని నేతన్న చౌక్‌వద్ద శ్రీ చైతన్య స్కూల్‌కు చెందిన విద్యార్థులతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై దిలీప్, సిబ్బంది, పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న మార్కెట్ కమిటీ సభ్యులు



రాజన్నను దర్శించుకున్న కమిటీ పాలకవర్గం

వేములవాడ: వేములవాడ రాజన్నను శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతరం వేదోక్త ఆశీర్వచనం చేశారు. పాలకవర్గ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు

సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో సీఎంకు నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ.. సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ రైతుల ఖాతాల్లో జమచేయడంతో ఆనందగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, బాల్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, కృష్ణారెడ్డి, లక్ష్మి, నారాయణరెడ్డి, రాజేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభం



వేములవాడఅర్బన్: వేములవాడలోని శ్రీఅయ్యప్ప స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. జనవరి 5 వరకు స్వాములకు అన్నదానం కొనసాగుతుందని తెలిపారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



రంగంపేటలో ఓటరు నమోదు వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

వీర్నపల్లి: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మారుతి రెడ్డి అన్నారు. శనివారం కంచర్ల, వీర్నపల్లి, రంగంపేట, గర్జనపల్లి గ్రామాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శని, ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2025 జనవరి 1నాటికి నాటికి 18 ఏళ్లు నిండిన యువత దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రెండ్రోజుల పాటు ఈ ఓటర్ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం రంగంపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆర్ఐ సంతోష్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, బూత్ లెవల్ అధికారులు అంజయ్య, శ్రీనివాస్, లక్ష్మనర్సవ్వ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్యాక్స్ డైరెక్టర్ భాస్కర్

సిరిసిల్ల ఎడ్యుకేషన్: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ అన్నారు. తంగళ్లపల్లి మండలం తాడూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏవో సంజయ్, ఏఈవో లక్ష్మణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినులు ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి



శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

కోనరావుపేట: పాఠశాలలో చదివే విద్యార్థినుల కోసం ఏర్పాటు చేస్తున్న కరాటే శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్ కోరారు. నిజామాబాద్ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శిక్షకులు మంగళగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకే

వేములవాడ : వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టుబడగా వారిని కోర్టులో శనివారం ప్రవేశపెట్టినట్లు టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఇందులో ఒకరికి ఒక రోజు జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమాన, ఇద్దరికి రెండ్రోజులజైలు, రూ. 1500 జరిమాన, 19 మందికి ఒక్కక్కరికి రూ. 1500 జరిమానా విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుబాబులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ మాజీ ఎంపీపీ ఎలుసాని మోహన్‌కుమార్ స్వగృహంలో శనివారం అయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. అల్మాస్‌పూర్ శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమం నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దసంఖ్యలో అయ్యప్ప మాలధారులు హాజరై స్వామివారి పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపీపీలు సుజాత, రేణుక, శరత్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, గురుస్వాములు ఇంద్రారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, శివారెడ్డి, చకిలం మధు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు దివ్యాంగులు ఎంపిక



ఎంపికైన వేములవాడ దివ్యాంగ విద్యార్థులు

వేములవాడరూరల్: వేములవాడ భవిత సెంటర్ దివ్యాంగులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీల్లో వేములవాడ భవిత సెంటర్ దివ్యాంగులు 8 మంది వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. నిర్వాహకురాలు కత్తి జయలక్ష్మిని, విద్యార్థులను డీఈవో, ఎంఈవోలు అభినందించారు. సెక్టోరియల్ సతీష్‌కుమార్, తదితరులున్నారు.

చేప పిల్లలు వదిలిన ముదిరాజ్ సంఘం సభ్యులు

వీర్నపల్లి: మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం సభ్యులు వెంకట్రాయుని చెరువులు, దండోని కుంటలో, 30వేల చేపపిల్లలను వదిలారు. కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘ సభ్యులు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **డ్రంకెన్ డ్రైవ్‌లో పలువురికి జైలు**

వేములవాడరూరల్ : వేములవాడ మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన పలువురికి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వేములవాడ కోర్టు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురికి ఒక రోజు జైలుతో పాటు రూ.వెయ్యి జరిమానా, మిగతా ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.15,00 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడపవద్దన్నారు.

● **నర్సరీని తరలించాలి**

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నర్సరీని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు నర్సరీని పరిశీలించారు. నర్సరీ ఉండటంతో పాములు పాఠశాలలోకి వస్తున్నాయన్నారు. పాఠశాల నుంచి నర్సరీని తరలించాలని పలుసార్లు మండల అధికారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు. రెండునెలల క్రితమే గ్రామంలోని బీసీ హాస్టల్‌లో ఓ విద్యార్థి పాము కాటుకు గురయ్యాడన్నారు. అలాంటి ఘటన పాఠశాలలో పునరావృతం కాకుండా చూడాలన్నారు.

● **కస్తూర్బాలో స్వయంపాలన దినోత్సవం**

ముస్తాబాద్: కస్తూర్బా బాలికల విద్యాలయంలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా, హెచ్‌ఎంగా వ్యవహరించారు. ప్రత్యేకాధికారి శ్రీలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● **ఆర్థికసాయం అందజేత**

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్‌కు చెందిన శ్రావణపల్లి స్వామి నెలరోజుల క్రితం మృతిచెందాడు. 2008లో పదో తరగతి చదివిన తోటి స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.1,44,000 అందజేశారు. ఇక్కడ అనిల్, శ్రావణ్, పారం విష్ణు, యాదగిరి, మారుతి, పరశురాం, తదితరులున్నారు.

● **మరమ్మతు పనులు**

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో భగీరథ నీరు వృథాగా పోతుండగా అధికారులు శనివారం మరమ్మతు పనులు చేశారు. 'భగీరథ.. వృథా' అనే శీర్షికన శనివారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. భగీరథ ఈఈ జానకీ ఆదేశాల మేరకు అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.

● **మండలంలో సర్వేపూర్తి**

ఇల్లంతకుంట : మండలంలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో శశికళ శనివారం తెలిపారు. మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో 32 గ్రామ జీపీల్లో సర్వే పూర్తయిందన్నారు. వెంకట్రావుపల్లి గ్రామ ప్రజలు సర్వేకు సహకరించలేదన్నారు. సర్వేలో అంగన్‌వాడీ టీచర్లు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

విప్ ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

● **మంత్రి పదవి ఇవ్వాలి**

బోయినపల్లి: ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కుర్మ యువ చైతన్య సమితి రాష్ట్ర నాయకుడు దయ్యాల కొమురయ్య కోరారు. శనివారం ఆయన విలేకరలతో మాట్లాడారు. రానున్న మంత్రివర్గ విస్తరణలో కురుమ సామాజిక వర్గం నుంచి ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



వేములవాడ: వేములవాడ పోలీస్‌స్టేషన్ ముందు పెద్ద గొయ్యి ఉండటంతో ఏదాదిగా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గొయ్యిపై పైకప్పు ఏర్పాటు చేయలేదు. నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డుపై గొయ్యి ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకా శం ఉందని, వెంట నే పైకప్పు ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :అన్వేష్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ, ఫోన్ నంబర్: 7995002848

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

బీజేపీ నాయకుల సంబరాలు



సిరిసిల్లటౌన్: సంబరాల్లో పాల్గొన్న బీజేపీ నేతలు



బోయినపల్లిలో ..

సిరిసిల్లటౌన్: మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై సిరిసిల్లలో శనివారం ఆపార్టీ నేతల సంబరాలు నిర్వహించారు. పట్టణంలో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, నాయకులు గాజుల వేణు, రాజు, శ్రీనివాస్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడంతో మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పటాకులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పర్శరామ్, రాజూరి కిరణ్, గంగాధర్‌చారి, బ్రహ్మప్రసాద్, ఓటకారి లక్ష్మిరాజం తదితరులున్నారు.

ముస్తాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై బీజేపీ నాయకులు మండలకేంద్రంలో శనివారం సంబరాలు నిర్వహించారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ తోపాటు కూటమికి భారీ విజయాన్ని మహారాష్ట్ర ప్రజలు అందించారని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, శంకర్, నరేశ్, కృష్ణ, కార్తీక్‌రెడ్డి, వరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: పెద్దలింగాపూర్‌లో బీజేపీ నాయకులు సంబరాలు జరిపారు.కార్యక్రమంలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలంలోని మండేపల్లిలో శనివారం గౌడసంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 150 మందికి సూపర్ స్పెషాలిటీ వైద్యులు హర్షిత్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడసంఘ అధ్యక్షుడు బలరాం గౌడ్,పెద్ది లక్ష్మయ్య గౌడ్, పెద్ది బాలచంద్రం, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్: మండలంలో రెండు వేర్వేరు ఘటనల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ముస్తాబాద్‌కు చెందిన చదువుల భాస్కర్ (33) ఆటోలో 5 క్వింటాళ్ల బియ్యాన్ని నామాపూర్‌కు తరలిస్తుండగా పట్టుకొని ఠాణాకు తరలించామన్నారు. ఆవునూర్‌కు చెందిన అనరాశి రాజేశ్ (25)ఆటోలో 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. రెండు ఆటోలను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నిధులు మంజూరుచేయాలి

ముస్తాబాద్: మండల అభివృద్ధికి కేంద్రం నుంచి, ఎంపీ ల్యాడ్స్ ద్వారా నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేసినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ముస్తాబాద్ నుంచి రాజక్కపేట వరకు డబుల్ రోడ్డు, బీసీ కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, జులోని గడ్డ, పల్లె మీద సీసీరోడ్లకు, హైమాస్ట్ లైట్లకు నిధులు కోరామన్నారు. అలాగే బందనకల్ వాసుదేవ ఆశ్రమం నుంచి మద్దికుంట వరకు బీటీరోడ్డుకు, బందలింగంపల్లి నుంచి సింగారం, నారాయణపూర్ మీదుగా డబుల్‌రోడ్డుకు వినతిపత్రం అందజేశామన్నారు. దీనికి మంత్రి స్పందించారన్నారు.

డీఎస్పీ విచారణ



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన కోనేటి రాము ఆటో డ్రైవర్‌ను కులంపేరుతో దూషించి, దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గోశిక గణేశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండలకేంద్రానికి చెందిన హరీఫ్ అనే ఆటో యజమాని వద్ద కోనేటి రాము ఆటోను అద్దెకు తీసుకొని నడుపుతున్నాడు. ఈనెల 21న గురువారం రాము ఆటో యజమానిని కలిసేందుకు వెళ్లగా, గణేశ్ తన ద్విచక్ర వాహనంతో రామును ఢీకొట్టి కులంపేరుతో దూషించాడు. అక్కడున్న వారు 100కు డయల్ చేయగా పోలీసులు చేరుకొని రామును సిరిసిల్ల ఏరియాసుపత్రికి తరలించారు. మరుసటి రోజు దాడి విషయమై రాము పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. దీనిపై డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి విచారణ చేపట్టారు. డీఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఉన్నారు.

ప్రభుత్వ భూముల వివరాలు ఇవ్వండి

బోయినపల్లి: మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు ఇవ్వాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ శనివారం తహసీల్దార్ కాలె నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు భూమిలేని పేదల ఇళ్ల స్థలాల ని మిత్తం సమాచారం అడిగినట్లు ఆయన పేర్కొన్నారు.

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం సంకెపల్లిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించేందుకు రాగా గ్రామానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. దాంతో అక్కడే ఉన్న పోలీసులు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

సమ్మె నోటీస్ అందజేత

వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శ్రీనివాస్‌కు శనివారం సమ్మె నోటీస్ అందజేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుచేయాలన్నారు. సమస్యలపరిష్కారం కోసం డిసెంబర్ 9,10, న సమ్మెలో కార్మికులు పాల్గొనాలన్నారు.